కాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 23.02.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తమ ప్రభుత్వం సబ్ కా వికాస్ అనే కృత నిశ్చయంలో భాగంగా అందరికీ ఆరోగ్యం అందించడమే తమ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. అంతరిక్ష శాస్త్రవేత్తల బృందంలో పెరుగుతున్న మహిళా భాగస్వామ్యం, దేశ యువతకు ఇది అద్భుతమైన వేదికగా మారుతుండడం విశేషమని ప్రధానమంత్రి ఈరోజు మన్ కీ బాత్ ప్రసంగంలో పేర్కొన్నారు.
3. మహిళా శాంతి పరిరక్షకుల తొలి సదస్సు రేపు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది.
4. ICC ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ లో చిరకాల ప్రత్యర్థులు భారత్ పాకిస్తాన్ మధ్య దుబాయ్ లో ఈరోజు జరుగుతున్న మ్యాచ్ లో పాకిస్తాన్ భారత్ కి 242 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది.

-------------------------

**EVE PM – VISIT**:

తమ ప్రభుత్వం సబ్ కా వికాస్ అనే కృత నిశ్చయానికి మూల స్తంభాల్లో అందరికీ ఆరోగ్యం అనేది ముఖ్యమైనదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మధ్యప్రదేశ్

లోని చెత్తర్పూర్ జిల్లాలో భాగేశ్వర్ ధామ్ వైద్య శాస్త్ర పరిశోధన సంస్థకు శంకుస్థాపన చేస్తూ ప్రధానమంత్రి ఈరోజు, మన ఆలయాలు కూడా కేవలం ప్రార్ధనా స్థలాలే కాక శాస్త్ర సామాజిక స్పృహ కి కూడా కేంద్రాలుగా ఉన్నాయని చెప్పారు. మన మహర్షులు మనకు ఆయుర్వేదం యోగ ఇచ్చారని ఈరోజు ప్రపంచవ్యాప్తంగా వీటిని అవలంబిస్తున్నారని ఆయన అన్నారు. అత్యాధునిక యంత్రాలు నిపుణులైన డాక్టర్లతో కూడిన క్యాన్సర్ ఆసుపత్రి అణచివేతకు గురైన బీద వర్గాల క్యాన్సర్ రోగులకు ఉచిత చికిత్స అందిస్తుంది. మధ్యప్రదేశ్, బీహార్, అస్సాం రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు పర్యటిస్తున్న ప్రధానమంత్రి ఈరోజు మధ్యప్రదేశ్ చేరుకున్నారు. భోపాల్ లో 2025 భౌగోళిక పెట్టుబడిదారుల శిఖరాగ్ర సదస్సును ఆయన ప్రారంభిస్తారు. రేపు బీహార్ లోని భాగల్పూర్ లో ఆయన పీఎం కిసాన్ పథకం కింద 19వ వాయిదా నిధులను విడుదల చేస్తారు. దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మందికి పైగా రైతులు 21 వేల 500 కోట్ల రూపాయల సహాయాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ కింద అందుకోనున్నారు. బీహార్లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. అస్సాంలో పర్యటించే నరేంద్ర మోడీ 2025 జుమోర్ వినోధిని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. తేయాకు పరిశ్రమ 200 సంవత్సరాలు పూర్తి చేసుకుని అస్సాంలో పారిశ్రామికీకరణ ప్రారంభమైన 200 ఏళ్లకు సంకేతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మంగళవారం నాడు ప్రధానమంత్రి గౌహతిలో అస్సాం 2.0 ఇన్వెస్ట్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సదస్సును ప్రారంభిస్తారు.

**NSD**

---------------------------

**MANN KI BAAT:**

భారత అంతరిక్ష రంగ ప్రయాణం అడుగడుగునా సవాళ్లను అధిగమించి ఈనాడు అద్భుతమైన విజయాలు నమోదు చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత నెలలో ఇస్రో 100వ రాకెట్ ప్రయోగం కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదని, అంతరిక్ష రంగంలో కొత్త శిఖరాలను చేరుకోవాలనే మన సంకల్పాన్ని కూడా ప్రతిబింబిస్తోందని అన్నారు. అంతరిక్ష శాస్త్రవేత్తల బృందంలో పెరుగుతున్న మహిళా భాగస్వామ్యం, అంతరిక్ష రంగం దేశ యువతకు అద్భుతమైన వేదికగా మారుతుండడం విశేషమని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**BYTE -1**

కృత్రిమ మేధ రంగంలో కూడా భారతదేశం దూసుకెళ్తోందని, ఇటీవల పారిస్ లో జరిగిన సమావేశంలో భారతదేశం ఏఐ రంగంలో సాధించిన పురోగతికి ఎంతో ప్రశంస లభించిందని అన్నారు. ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో నరేంద్ర మోదీ మాట్లాడుతూ... తెలంగాణలోని ఆదిలాబాద్‌లో ఒక ప్రభుత్వ పాఠశాలలో "థోడాసం కైలాశ్" అనే ఉపాధ్యాయుడు కృత్రిమ మేధ సాధనాల సహాయంతో కొలామి భాషలో పాటను కంపోజ్ చేయడాన్ని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

**BYTE -2**

ఈసారి మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు వివిధ రంగాలలో విజయం సాధించి, ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న మహిళలకు తమ సామాజిక మాధ్యమ ఖాతాలను అప్పగిస్తానని ప్రధానమంత్రి చెప్పారు.

**BYTE -3**

కొద్ది రోజుల్లో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భాన్ని ప్రస్తావిస్తూ, సైన్స్ పట్ల ఉత్సుకతను మరింత పెంచుకోవడానికి పిల్లలు, యువత పరిశోధనా ప్రయోగశాలు, ప్లానిటోరియం, స్పేస్ సెంటర్ల వంటి ప్రదేశాలను సందర్శించాలని ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారు.

పరీక్షల సీజన్ ప్రారంభమవుతున్న నేపధ్యంలో విద్యార్థులకు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా పూర్తి సానుకూల స్ఫూర్తితో పరీక్షలు రాయాలని అన్నారు. తాము నిర్వహిస్తున్న పరీక్ష పే చర్చ కార్యక్రమం ఇప్పుడు సంస్థాగత రూపానికి చేరడం సంతోషం కలిగిస్తోందని ప్రధాని అన్నారు.

**BYTE** -4

**NSD**

---------------------------

**HM-DELHI CM**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఈరోజు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను న్యూఢిల్లీలో ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఢిల్లీలో ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం ప్రజా సంక్షేమ పథకాల పట్ల అచంచలమైన విశ్వాసం చూపారని అమిత్ షా ఈ సందర్భంగా చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా ఢిల్లీ రాష్ట్ర ప్రజల ఆశయాలను తీర్చి రాష్ట్రాన్ని కొత్త శిఖరాలు అధిరోహించే లాగా చేస్తారని ఆయన చెప్పారు. రక్షణ మంత్రి రాజు నాథ్ సింగ్ ను కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి కలుసుకున్నారు. ఇదిలా ఉండగా ఢిల్లీ శాసనసభ పక్ష సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేఖా గుప్తా రేపటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న శాసనసభ సమావేశంలో కాగ్ నివేదికను సమర్పించడం

ముఖ్యమైన అంశమని చెప్పారు. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన అనంతరం జరుగుతున్న తొలి సమావేశంలో ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తారు. స్పీకర్ ఉప స్పీకర్ పదవులకు రేపు ఎన్నికలు జరుగుతాయి.

**NSD**

---------------------------

**MAHA.- BUDGET SESSION**:

మహారాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు మార్చ్ 3వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరుగుతాయి. శాసనసభ, శాసన మండలి కార్యకలాపాల సలహా సంఘం ఈ ఉదయం ముంబైలో సమావేశం అయిది. రాష్ట్ర బడ్జెట్ ను ఉభయసభల్లో మార్చి 10వ తేదీన ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. బడ్జెట్ సమావేశాల్లో శాసనసభ మార్చి 8వ తేదీన కూడా కొనసాగిస్తుందని కార్యకలాపాల సలహా సంఘం ప్రకటించింది.

**NSD**

---------------------------

**MEA-WOMEN PEACEKEEPER CONFERENCE**:

మహిళా శాంతి పరిరక్షకుల తొలి సదస్సు రేపు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. 'శాంతి పరిరక్షణలో మహిళలు - అభివృద్ధి చెందుతున్న దేశాల దృక్పథం' అనే ఇతివృత్తంతో రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సును విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖతోనూ యునైటెడ్ నేషన్స్ పీస్ కీపింగ్ సెంటర్ తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి అంతర్జాతీయ శాంతి పరిరక్షక దళాలకు సైన్యాన్ని పంపించే 35 దేశాలకు చెందిన మహిళ శాంతి పరిరక్షకులు ఈ సదస్సులో పాల్గొంటారు. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ ముఖ్య ఉపన్యాసం చేస్తారు. యునైటెడ్

నేషన్స్ ఉన్నతాధికారులు ఇతర భాగస్వాములు కూడా ఈ సదస్సుకి హాజరుకానున్నారు. సదస్సులో పాల్గొనే మహిళ శాంతి పరిరక్షకులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా కలుసుకుంటారు.

**NSD**

---------------------------

**PAK-AFGHAN REFUGEES**

అమెరికా అందిస్తున్న పునరావాస సౌకర్యాన్ని అందుకొని ఆఫ్గనిస్తాన్ శరణార్థులను అక్రమ వలసదారులుగా పరిగణించి స్వదేశానికి తిరిగి పంపుతారని పాకిస్తాన్ హెచ్చరించింది.. ఈ విషయంలో తాము అమెరికాతో చర్చలకు సిద్ధమని సెటిల్మెంట్ సౌకర్యం లేని శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్ళవలసి ఉంటుందని పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి విదేశాంగ మంత్రి అయిన ఇషాక్ దార్ చెప్పారు. శరణార్థులకు సంబంధించి తమ విధానం  స్పష్టం అయ్యేంతవరకు అమెరికా శరణార్థుల ప్రవేశ కార్యక్రమాన్ని నిలుపు చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించారు. యుద్ధంతో చిన్నాభిన్నమైన తమ దేశంలో ఘర్షణను తప్పించుకునేందుకు పారిపోయి వచ్చిన ఆఫ్ఘనిస్తాన్ వలసదారులు అనేక దశబ్దాలుగా పాకిస్తాన్లో తలదాచుకుంటున్నారు. 2021లో తాలిబాన్ తిరిగి అధికారంలోకి రావడంతో లక్షలాదిమంది afghan పౌరులు పాకిస్తాన్ కు శరణార్థులుగా వెళ్లారు. అయితే వారిని అనుమతించేందుకు పాకిస్తాన్ ఇప్పుడు నిరాకరిస్తోంది.

**NSD**

---------------------------

**CRICKET**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఈరోజు దుబాయ్ లో జరుగుతున్న మ్యాచ్ లో ముందు బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 50 ఓవర్లలో 241 పరుగులు చేసింది. పాకిస్తాన్ జట్టులో సౌద్ షకీల్ 62 పరుగులు చేశారు. హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు, కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు తీసుకున్నారు. చిరకాల ప్రత్యర్థులు అయిన ఈ రెండు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ పట్ల సర్వత్రా ఆసక్తి వ్యక్తం అవుతుంది.

**NSD**

----------------------------

**EVE PM – VISIT**: Prime Minister Narendra Modi has said 'health for all' is one of the main pillar of his government's resolve- 'Sabka Saath, Sabka Vikas'. The Prime Minister, laying foundation stone for the Bageshwar Dham Medical and Science Research Institute in Chhatarpur district of Madhya Pradesh this afternoon, said that our temples have also been centers of science and social consciousness besides centers of worship. Mr Modi said that our sages gave us the science of Ayurveda and Yoga which are being practiced all over the world today. The cancer hospital, equipped with state-of-the-art machines and specialist doctors, will offer free treatment to underprivileged cancer patients. As part of his three-day visit to Madhya Pradesh, Bihar, and Assam, Prime Minister today reached Madhya Pradesh where the Prime Minister will also inaugurate the two-day Global Investors Summit 2025 in Bhopal. Tomorrow, the Prime Minister will travel to Bhagalpur in Bihar, where he will release the 19th installment of the PM KISAN scheme. Over 9.7 crore farmers across the country will receive direct financial assistance totaling more than 21 thousand 500 crore rupees. He will also inaugurate and dedicate various development projects in Bihar. Prime Minister Modi will then head to Guwahati to attend the Jhumoir Binandini (Mega Jhumoir) 2025 event. The Mega Jhumoir celebration marks 200 years of the tea industry and the beginning of industrialization in Assam. On Tuesday, he will inaugurate the Advantage Assam 2.0 Investment and Infrastructure Summit 2025 in Guwahati.

**HM-DELHI CM**: Delhi Chief Minister Rekha Guota today met Union Home Minister Amit Shah at his residence in New Delhi. In a social media post, Mr Shah said that the people of Delhi have shown unwavering faith in the leadership and public welfare policies of Prime Minister Narendra Modi. He added that keeping their trust intact, the tenure of Rekha Gupt as a Chief Minister will definitely take Delhi to new heights and will fulfill aspirations of the people. Mrs Gupta also met Defence Minister Rajnath Singh in the national capital. Mr Singh extended his best wishes to her to take Delhi on the path of development and good governance.

**DELHI CM- ASSEMBLY**: Delhi Chief Minister Rekha Gupta has said that tabling of CAG report will be the most important aspect of the upcoming three day assembly session starting from tomorrow. Addressing a press briefing after the legislative party meeting, she said that in the inaugural assembly session all MLAs will take their oaths. She added that Elections for the positions of Speaker and Deputy Speaker will also be held tomorrow. Mrs Gupta said that the three-day session has been strategically planned to address significant issues affecting the residents of Delhi.

**MAHA.- BUDGET SESSION**

The Budget Session of the Maharashtra Legislature will be held from March 3 to March 26. The Advisory Committee on Legislative Assembly and Legislative Council Business met at Vidhan Bhavan in Mumbai this morning. The advisory committee has informed that the State Budget will be presented in both the Houses of the Legislature on March 10. The committee further informed that during the Budget Session, the Legislative Assembly will continue its work on March 8, which is a public holiday. It was decided in this meeting to declare a holiday on 13 March 2025 on the occasion of Holi. <>

**MEA-WOMEN PEACEKEEPER CONFERENCE**

The first-ever Conference for Women Peacekeepers on the theme "Women in Peacekeeping: A Global South Perspective will take place in New Delhi from tomorrow. The two-day conference is being organised by the Ministry of External Affairs in collaboration with the Ministry of Defence

and the Centre for United Nations Peacekeeping CUNPK. The conference brings together participation of women peacekeepers from 35 Troop Contributing Countries from the Global South. External Affairs Minister Dr S Jaishankar will deliver the key note address. The United Nations will be represented by UN Under Secretary General, Department of Peace Operations, Jean- Pierre Lacroix and UN Special Coordinator Christian Saunders. They will join other relevant stake-holders pertaining to the peacekeeping domain in the conference. The participating women peacekeepers will also call on President Droupadi Murmu.

**PAK-AFGHAN REFUGEES:** Pakistan has warned that Afghan refugees not accepted for resettlement by the United States would be treated as illegal immigrants and face deportation. Deputy Prime Minister and Foreign Minister Ishaq Dar said, while Pakistan was open to negotiations with the US on the matter, refugees whose resettlement is denied would face deportation. Last month US President Donald Trump passed an order suspending the US Refugee Admissions Program until the further entry of refugees aligns with their interests. Pakistan has intensified its crackdown on Afghan refugees arresting them under various pretexts. Fleeing from war and conflict in their country, migrants from Afghanistan have been taking refuge in Pakistan for decades now. With the Taliban returning to power in 2021, millions of Afghans migrated to Pakistan. In 2023, the situation of migrants deteriorated with Pakistan authorities engaging in abusive tactics and mass deportation.